**పి.వి.యస్. లక్ష్మీవల్లి • షోడశి**



"అమ్మ మిమ్మల్ని భోజనానికి రమ్మంది." అంది గిరిజ. డైనింగ్ టేబులు దగ్గ అప్పుడే భోజనానికి కూర్చున్నారు. గోస్వామి గాయిత్రి దంపతులు. కిట్టూ ఆ రోజే వచ్చేడు. బెంగుళూరు నుంచి.

"దా కూర్చో!" అంది గాయిత్రి సాదరంగా.

"మీకు చెప్పి రమ్మంది." అంది. డైనింగ్ టేబుల్ మీదకు చూస్తూ కిట్టూ గిరిజ వంక కొత్తఅమ్మాయిని చూసినట్లు చూసేడు.

"మాకా కిట్టూకా!" అన్నారు గోస్వామి.

"అందర్ని రమ్మన్నారు." అంది గిరిజ.

"ఏమిటి విశేషం!" అన్నది గాయిత్రి.

"నాకు తెలుసు!" అన్నాడు కిట్టూ.

"ఏమిటిట!" అంది గాయిత్రి.

"ఇవ్వాళ డిశంబరు ఇరవయిఅయిదు."

"అయితే" ?

"ఇవ్వాళ పింకీ గారి బర్త్‌డే!"

"అవునా!" అన్నారు ఇద్దరూనూ. గిరిజ మాట్లాడ లేదు. బుగ్గలు మటుకు ఎర్ర బారాయి.

"తప్పకుండా వస్తాము. ముందు నువ్విక్కడ భోజనంచేసేయి. నీ కిష్టమయిన పడింహాలు, గుమ్మడిపులుసు చేసేను." అంది గాయిత్రి.

"వద్దు అమ్మ నాన్న, నా కోసంచూస్తారు తప్పక వచ్చేయండే!" అంటూ పరుగెత్తింది. హాల దాటేలోపున కిట్టూ బలమయి చేయి గిరిజ భుజంమీద పడింది. పరుగెత్తేకాళ్ళు ఆగిపోయేయి

"అబ్బ! ఏమిటి!" అంది చిరాకుగా.

"మేడ మీదకురా! నీ కోసం బహుమతి తెచ్చాను."

"సాయంత్రం ఇద్దువుగాని లే!"

"నేను భోజనానికిరాను."

"ఎందుకు రావు?"

"నన్ను పిలవలేదుగా!"

"నువ్వొ వచ్చినట్టు తెలీలేదు. అయినా ఏ మనుగా! ఇప్పుడు రావచ్చులే అన్నిటికీ పెద్ద బడాయి!"

"మేడ మీదకు వస్తే వస్తాను." బిక్క ముఖం పెట్టి నిలబడిపోయింది.

"అంత ఏడుపయితే వద్దులే!" అం... డైనింగ్ హాలులోకి వెళ్ళిపోయేడు కిట్టూ.

కిట్టూ అసలు పేరు క్రిష్ణకాంత్ చిన్నప్పటి నుంచి ముద్దుగా కిట్టూ అని పిలవటం ... ఆఫీసుల్లోనేకాని బంధువుల్లో క్రిష్ణకాంత్ ఎం. బి.ఎ. అంటే ఎవరికీ తెలియదు. గోస్వామి గాయిత్రిలకు ఒక్కడే పిల్లవాడు. అయిదారేళ్ళ బట్టి కిట్టూకి సంబంధాలు వెతుకుతున్నారు. కాని ఏ పిల్లా అతనికి నచ్చటంలేదు. ఇరవయి ఆరేళ్ళు ... తున్నాయి. ఒక కంపెనీలో ... మేనేజరుగా నాలుగేళ్ళబట్టి బెంగుళూరులో వుంటున్నాడు. క్రిస్‌మస్ శలవకి నాలుగు రోజులు శలవుపెట్టివచ్చేడు. ఈసారి ... ఆర్నెల్లు అయిపోయింది తల్లిదండ్రుల దగ్గరకి వచ్చి. గాయిత్రి అపురూపంగా కొడుకుని తడిమి తడిమి చూసుకుంది.

"ఇంకా పొత్తిళ్ళల్లో కుర్రవాడా కిట్టూ! పెళ్ళి చేస్తే నలుగురు మ... వుందురు." అన్నారు గోస్వామి.

"తనకి నలుగురు మనుమలు ...

కిట్టూ నాకు చిన్న పిల్లవాడే.'' అం ి గాయిత్రి వెన్నపూస వళ్ళంతా రాసి వ ంచిగంధం అలిగదీసి చాయపెసరపిండి లో కలిపి నలుగు పెట్టి తలరుద్దింది. ంకిలజుత్తు కొంచెము పలచపడుతుంది. న్నప్పుడు దుబ్బులా ముఖమంతా పరచుకు వుండేది.

"ఏమందిరా పింకీ! వెనక తలే పరు గెత్తావు అంది గాయిత్రి.''

బెంగుళూరు నుంచి మంచి ప్రజంట్ తెచ్చాను. ఇస్తానుఅన్నాను వద్దుటే మ్మంది '' అన్నాడు పులుసు అన్నంలో వడియాలు కొరుకుతూ.

''చిన్నప్పటిలా నీచుట్టు తి రుగుతూ నీ చేత మొట్టికాయలు తినటానికి పింకీ చిన్న పిల్లనుకున్నావా! కాలేజీగర్ల్. ఇప్పుడు అన్నారు గోస్వామి. నవ్వుతూ కొడుకుతో "అబ్బో! ఎం చదువుతొందిట ఈవిడ?''

''ఇంటర్‌మీడియటు పరీక్ష వ్రాస్తుంది ఇంక!''

"అల్లాగా!" అన్నాడు కిట్టూ. గిరిజ చిన్నప్పుడు చాలా సున్నితంగా త గులాబి రంగులో వుండేది కిట్టూకి పదిస వత్సరాలు వచ్చేదాక లీలారామయ్యలకు కు గా కిట్టూ యే ముద్దుబాలుడు లాగ వుండేవాడు. నడి వయస్సు వచ్చినా కూడ లీ రామయ్య దంపతులకు సంతానం కలగలేదు. ఒక సుప్రభాతాన్న వాళ్ళింట్లో ఊయ ఊగింది. ఆర్నెల్ల గులాబిరంగు పాప. ఆ ఉయలలో! కిట్టూ కి ఇది చాల అసహనం కలిగించింది. "అమ్మ అమ్మ! లీలా అంటికి చిన్న పాపెందుకు"! అన్నాడు. ''నువ్వు పెద్దవాడ వయిపోతున్నావుట అందుకని వాళ్ళు ఆ పాపాయిని తెచ్చుకున్నారు.'' అంది గాయిత్రి.

"అస్తమానూ ఏడుపు. ఒక ఆటా పాటా ఏం లేదు, దానికి" అన్నాడు విసుగ్గా. ఎత్తుకోబోతే కయ్ మంటూ ర ం తీసేది

"ఇంకా ఛంటిపిల్ల కదా! కొన్ని రోజులు పోనీయి. నిన్నెలా వేపుకు ంటుందో!" అంది గాయిత్రి. ఆవిడ అ మాటలు నిజమే అయ్యాయి నడక వచ్చే సగ్గర్నుంచి. గిరిజను ఇంటికే తెచ్చి ఆడించే సు. తన బొమ్మలు, ఇంటి, అన్నీ ఇచ్చి ఆడించే వాడు. హోం వర్కు చేస్తున ంత సేపూ టేబులు మీద బొమ్మలాగ చిన్న చిన్న బొమ్మల పుస్తకం చూస్తూ కూర్చుండేది.

గిరిజ చాలా సున్నితంగా సుకుమారంగా వుండేది. పారిజాతం పువ్వులా మెత్తగా వుండేది ఆ పిల్ల శరీరం. ఎత్తుకుంటే తేలిగ్గా సన్న జాజి పూలచెండులా వుండేది. అయిదేళ్ళు వచ్చేదాక గిరిజకు అన్నీ ముచ్చట్లే. నడకకు అరిసెలు. మాటకు పంచదార చిలకలు పంచింది లీలా. పుట్టిన రోజు అయితే పెళ్ళి అంత హడావుడి చేసేది ఆవిడ. కాన్వెంట్‌కి పంపడం మొదలు పెట్టారు. కిట్టూ కాలేజీ చదువులకి ఎదిగాడు. అస్తమానూ పెన్నులని, పుస్తకాలనీ, బొమ్మ లనీ, కిట్టూ కాలేజీ నుంచి వచ్చేసరికి వేపిం చుకు తినేది. బెంగుళూరు మకాం వెళ్ళినాక గిరిజ స్నేహం కొంచెం తగ్గింది. నాలుగు నెలలకీ, అయిదు నెలలకీ వచ్చినా, ఒక పూటా, అర పూటా వుండటంతో అంత పరిశీలనగా గిరిజను చూడలేదు. ఆర్నెల్ల క్రితం వచ్చాడు. లాగానే లీలా రామయ్యలను చూడటం అతనికి అలవాటు. నాలుగిళ్ళ అవతల వున్నారు వాళ్ళు. సాయంకాలం ఆరుగంటలు దాటింది. అతను వెళ్ళేసరికి. వరండాలో ఈజీచైర్‌లో జేర బడి ఎదో పుస్తకం చదువుతోంది దీక్షగా. శ్రావణమాసమేమో చల్లగా హాయిగా వుంది. వరండా చివరనున్న పారిజాతాలు సన్నటి వానజల్లకి అప్పుడే విచ్చుకున్నాయి. సున్ని తమయిన సురభిళ మనోహర పరిమళం! లేతగంధం రంగు ఫుల్‌వాయిల్ మాక్సీ. లోపల వైనా సిల్కు పెట్టీ కోటు లేసు వల్ల ఆ పిల్ల దుస్తులు ధరించి వున్నట్లు తెలు స్తోంది. వెనకాతలే వచ్చి కళ్ళు మూసాడు.

"ఎవరది! నీతా!" అంది.

సిల్కులాంటి జుట్టు అతని చేయికి ఏదో తెలియని వింత స్పర్శ సుఖాన్నిస్తోంది. అతనికి చెప్పలేని పులకింత కలిగింది.

"నీత కాదు. పీత!"అన్నాడు నవ్వుతూ, చేయి వదిలేస్తూ.

"ఓహో కిట్టూ! ఎప్పుడువచ్చేవు!" అంది లేస్తూ.

"ఇప్పుడే" అన్నాడు.

"ఇ క్కడికి కాదు. ఈ ఊరికి"

"అ ఇప్పుడే! అంటీ లేరా!" అన్నాడు కూర్చుంటూనే.

"గుడికి వెళ్ళింది. అయినా నువ్వు వచ్చి నట్లు నాకు తెలియదుగా! నాన్న కూడా ఎటో వెళ్ళారు. మరి!"

"కూర్చుంటాలే!"

"కాఫీ తెస్తానుండు" అంది గిరిజ.

"వద్దు పింకీ. త్రాగే వచ్చాను"

"పింకీ పింకీ ఏమిటి? పుంకీలాగ అమ్మకు చెప్పాను. అలా పిలవొద్దని క్లాసులో బాయిస్ ఒకటే నిక్‌నేమ్స్ పెట్టి ఏడిపిస్తున్నారు. చక్కగా గిరిజా అని పిలవకూడదూ!"

"ఏడిపిస్తే ఏడవకుండా వుంటే సరి నన్ను కిట్టూ అనడం లేదూ! కిట్టూ ఏమిటి చిట్టూ తవుడు లాగ!"

"నువ్వు మగాడివి! నిన్నెవరూ ఏమీ అనరు"

"అబ్బోసి ఆడపిల్లా! మీరు ఏడుస్తూ వుంటారు కనుకఏడిపించ బుద్ధి పుడుతుంది మేము ఏడవం కనుక మమ్మల్ని ఎవరు ఏమీ అనరు."

"పోనీలే! బెంగుళూరు నుంచి ఏమి తెచ్చావు! నాకు?"

"ఏదో ఒకటి తేవాలా! ఆశ దోశ అప్పడం దప్పళం!"

"తెస్తూ వుంటావు కనుక అడిగానులే"

"తెచ్చానులే! ఉడుక్కోకు"

"ఏమిటి! చెప్పు!"

"తాయిలం!"

"ఇయ్యి మరి!"

"జేబులో వుంది. చూసుకో!"అన్నాడు నిజంగానే అతని జేబులో కాడ్‌బరీస్ చాక్ లెటు వుంది. గగ్గరకు వచ్చి జేబులో చేయి పెట్టింది. తీసుకోబోయేంతలో—

"బుజ్జి పింకీ పిల్లా!" అంటూ రెండు చెంపలూ ముద్దు పెట్టేసుకున్నాడు. గిరిజ వళ్ళంతా చెమటలు పట్టేసింది. చేయి తో కూర కాడలా వ్రేలాడిపోయింది.

"అరే! ఏమయింది నీకు. ఇల్లాగ పోయావేమిటి? పింకీ, పింకీ!" అంటూ కుదిపాడు. తను లేచి ఆ పిల్లను జాగ్రత్తగా కూర్చోబెట్టాడు. అప్పుడే బజారు నుంచి పని కుర్రాడు రామూ వచ్చేడు.


"రామూ! రెండు కప్పుల కాఫీ కలిపి కొనిరా" అన్నాడు.

"మీరెప్పుడు వచ్చారండీ" అన్నాడు సంబ రంగా రాము.

"ఇప్పుడేలే" అన్నాడు,

రాము లోపలికి వెళ్లాడు.

"పింకీ పింకీ" అన్నాడు చెవి దగ్గర నోరు పెట్టి మెల్లిగా గుసగుసగా.




"ఛీ ఛీ నాతో మాట్లాడకు. వెధవ మీసాలు పెంచావు. బుగ్గంతా మండిపోతుంది. అంత గట్టిగా మరీ అంత గట్టిగానా......"

"మెల్లిగా ఎల్లా మరి! నాకు తెలియదే!" నువ్వు మెల్లిగా ముద్దు పెట్టి చూపించ కూడదూ! పింకీ"

"ఛీ ఛీ నీ చెంపలు గరకుగా వుంటాయి. నాకు అసహ్యం. అల్లాగ బెంగుళూరులో బోలెడంత మంది అమ్మాయిలుంటారు కదా! వాళ్ళని అల్లా చేసి చూడు. తెలుస్తుంది. వాళ్ళెలా ముద్దులు పెట్టారో"

"అక్కడ అమ్మాయిలు కూడా మీసాలు పెంచుతారు తెలుసా నీకు"

"ఛీ ఛీ" అంది గిరిజ. ఇంతలో లీలా రామయ్యలు వచ్చారు.

"అరే కిట్టూ!" అంటూ ఇద్దరూ ఆప్యాయంగా పలకరించారు.

''బూరెలు ఎప్పుడు పెట్టాలో రా కిట్టూ" అంది లీల.

"మీరు ఎప్పుడు వండితే అప్పుడు తింటానికి రెడీ!" అన్నాడు కిట్టు.

"మాటలు నేర్చావు. అయ్యప్ప గారు నిన్ను కనుక్కోమన్నారు. వాళ్ళ అనిత యం.యస్సీలో జేరింది. నువ్వంటే ఆ పిల్లకి ప్రాణంట. తెల్లగ పొడుగ్గా వుంటుంది. నీకు తెలియని పిల్ల కాదుగా? వూ అనేయకూడదూ?" అంది లీల.

"అమ్మ కిష్టమయితేఅలాగే!' అన్నాడు కిట్టూ.

"ఆవిడ నీకిష్టమయితే అలాగే అన్నారు" అంది లీల. నవ్వేసాడు కిట్టూ. తర్వాత రెండు రోజులున్నాడు అక్కడ. రెండు రోజులూ పింకీ రాలేదు. వెళ్ళే ముందు పెట్టె సర్దుకుంటున్నాడు మేడ మీద తన గదిలో. గిరిజ పైకి వచ్చింది.

"రావటం లేదేం!" అన్నాడు. గిరిజ చేతిలో రవ్వ లడ్లు వున్నాయి.

"అమ్మ నీకిమ్మంది" అంది. గిరిజ సమాధానంగా.

"రవ్వ లడ్లు చేసిందా అంటీ!"అన్నాడు ఒకటి తీసుకుని తింటూ.

"మా అమ్మ చేయలేదులే" అంది.

"మరి?"

"అనిత పుట్టిన రోజట. వాళ్ళు చేశారు. మాకు కొన్ని ఇచ్చారు. అందులో కొన్ని నీకిమ్మని చెప్పి పంపింది అమ్మ."

"అబ్బ చాల బాగున్నాయి. అందుకనే ఇంత తీయగా వున్నాయి. పుట్టిన రోజు స్వీట్స్‌కి వున్న రుచి దేనికీ వుండదు"

"వాళ్ళు పచ్చకర్పూరం, కుంకుమ పూవు వాడరు."

"అందుకా బాగున్నాయే ఎంచేతో" అంటూ ఇంకొకటి తీసుకున్నాడు.

"నువ్వు పచ్చ కర్పూరం వాసన లేందే తినవుగా!"

"మరి ఎందుకనో చాల టేస్టుగా వున్నాయిలే" నవ్వేసాడు.

వెళ్ళబోయింది. "ఆగు. ఆగు. రెండు రోజుల బట్టి కనిపించటం లేదే?" అన్నాడు.

"వూరికినే. రావటం లేదులే."

"అది కాదు. నిజం చెప్పు"

"నిజంగానే"

"నా మీద ఒట్టు!"

గిరిజ మాట్లాడలేదు. లేత పసుపురంగు జార్జెటు వోణీ. తెల్ల సిల్కు జాకెటు. లేత నీలి రంగు లంగా. పచ్చగా పచ్చగా పాదాలు. భలే ముద్దు వచ్చేసింది. దగ్గరికి చేయి పట్టుకు లాక్కున్నాడు. గుండెల దాకా వచ్చింది గిరిజ.

"అబ్బో! చాల పొడుగయినావు. నా అంత అయిపోతావా! కొంపతీసి!" అంటూ రెండు బుగ్గలూ ముద్దు పెట్టుకుంటూ.

"బుగ్గలు మంట పుట్టలేదు కదూ! మెల్లిగానే పెట్టాను, అన్నాడు.

గిరిజకు కళ్ళమ్మట నీళ్ళు వచ్చాయి.

"అరె ఎందుకు!" అన్నాడు కంగారు పడుతూ.

"నువ్వు బెంగుళూరులో అమ్మాయిలకి కూడా......... ఇల్లాగ"

"ఛ ఛ నేనెవర్నిబడితే వాళ్ళని ముద్దులాడుతాననుకున్నావా! పిచ్చిపిల్లా. నువ్వంటే చిన్నప్పట్నించి ఎత్తుకుని ఆడించిన వాడ్ని కనుక ఆ చనువుకొద్దీ ముద్దు పెట్టుకున్నాను నిన్నెత్తుకొని ఆడించుతుంటే నువ్వడిగిన బొమ్మ ఇయ్యకపోతే నా చెంపలూ చేతులూ ఎక్కడ పడితే అక్కడ కొరికేసేదానివి. తెలుసా! ఎంత మంట పుట్టేసేదో. ఒకసారయితే మా అమ్మ గాభరా పడి, ఇంజక్షన్ కూడా ఇప్పించింది." అన్నాడు.

గిరిజ మాట్లాడలేదు.

"గులాబీ మొగ్గలా వుండేదానివి. అసలు పింకీ అనే పేరు నేనే పిలిచేవాడిని. ముందస్తుగా. తర్వాత నీకు అదే ముద్దుపేరు అయిపోయింది" అన్నాడు.

"అనిత గట్టిగా మాట్లాడుతుంది. తనకే వీణ వాయించడం వచ్చునని తగని గర్వం" అంది గిరిజ.

"బెంగుళూరు వాళ్ళు వీణాగానం అంటే చెవి కోసుకుంటారు.


"అదే అంటుంది అనిత. వాళ్ళ మామయ్య బెంగుళూరు లో వున్నారుట. వాళ్ళకి రెండు అవుట్ హౌసులున్నాయిట. మీకు పెళ్ళి అయితే బాడుగకి ఇళ్ళు దొరకవు అనే ప్రాబ్లం వుండదుట!''

"ఇంకేమంది!'' కుతూహలంగా చూసేడు గిరిజ వేపు.

"నీకు కారు కొనిస్తారుట! వాళ్ళ నాన్న గారు మీరు నంది హిల్స్‌లాల్ బాగ్ మైసూరు ట్రిప్పులు తిరుగుతూంటారుట! ఎప్పుడ అంటే అప్పుడు తను మైసూరు వెళ్తుందిట అన్నీ బిన్నీ సిల్కు చీరలే కొంటుందట మీ ఇంట్లో ఫోను కూడా పెట్టుకుంటారుట!"

"రోజూ మైసూరు పాక్ చేసుకు తింటుందా!"

"నీ కంత వెళాకోళమే! క్రిష్టకాం అంటే నేను పడిచచ్చి పోతాను అంటూం నీ కోసం ఒక స్వెట్టర్ అల్లుతుందిట! నీలం రంగు ఊలుతో! అరెరె చచ్చిపోవటం ఎందుకు పాపం?




"ఛత్! అంత్రే అంత ఇష్టము అన్న మాట తెలుసా ?

"అల్లాగా! రోజు ఇవే మాట్లాడుకొంటూ వుంటారేమిటి."

"నేను రోజూ వీణ నేర్చుకుందుకు వెళ్తాను కదా."

సంగీత పాఠాలు చెబుతుందా. అనిత?"

"మా టీచర్ అక్కడకి వస్తారు."

"మీ టీచర్ పావని కాదా."

"అరె నీ కెల్లా తెలుసు."

"మీ పావని అయ్యంగార్ బెంగుళూరు కచ్చేరి చేయటానికివచ్చింది వచ్చినప్పుడు?

"మా రూంలోనేవుంది. పెద్ద హంగు ఆర్భాటమూ ఎక్కువ. సంగీత కచేరి చేయటానికి లిప్‌స్టిక్ ఐలాష్ తలలు మూపెడు కదంబమాల చెంపలకి రోజ్ ఫినిష్ ఎందుకు? డాన్సర్ కయితే ఆమేకప్పుడు తప్పని సరి కానీ."

"అనితే నీ అడ్రస్సు ఇచ్చింది. తెలుసా వచ్చేనెలలో వాళ్ళ క్లాసుమేట్స్ బొటానికల్ స్పెసిమన్స్ కోసం టూర్ వస్తారుట. పావని అయ్యంగార్ చెల్లెలు వనజ కూడా. నువ్వంటే ఇష్టంట. ఆ అమ్మాయి కూడ వస్తుందిట."

"వనజ నాకు తెలుసు లెటర్స్ వ్రాస్తు వుంటుదిలే."

"నీకా!"

అవును పెన్ ఫ్రెండ్స్‌మి మేము."

"ఛఛ! నా కాల్లాంటివి నచ్చవు బాబూ అంది గిరిజ. ముఖం చిట్లించి.

"అబ్బబ్బ. ఇంకా ముద్దుచేస్తున్నావు. ఇంకపో తల్లి" అన్నాడు. నవ్వుతూ, గిరిజ మెట్లుదిగి పారిపోయింది. తర్వాత ఇదే రావటం. ఇప్పుడు గిరిజని చూడగానే ఆ సంగతులన్నీ గుర్తుకి వచ్చేయి గిరిజ చాలా బాగుంది. నిజంగానే అనుకున్నాడు. గిరిజ ఇంకా చాలా చిన్నగానే ... రెస్పాన్స్‌లేదు !

"అమ్మా! గిరిజకు పెళ్లిచేయరా! అంటీ!"

"ఇంకా చిన్నపిల్ల కదా! ఆవిడ అన్న కొడుకు వున్నాడులే సంబంధాలు వెతుక అక్కరలేదు" అంది గాయిత్రి.

"ఎవరా! బి కాం. చదివే మాధవ్‌కా! పింకీ !"

"అతనికే !"

"నల్లగా వుంటాడే!" వెంగగా అన్నాడు.

"ఆవిడకి అన్న కొడుకాయె! నలుపయితేనేం! ఇంటపు అల్లుడు అవుతాడు,"

"అల్లాగా!... అన్నాడు. ఆలోచనగా. రాత్రి ఎనిమిది గంటలకు గాయిత్రి గోస్వామి, గిరిజ ఇంటికి భోజనానికి బయలుదేరారు.

"నువ్వు రావురా! పింకీ పిలిచింది కదా పాపం !"

"రాను తలనొప్పిగా వుంది. ఆంటీ సేమ్యా చేస్తే పంపించమను చాల్ను. మళ్ళీ పెద్ద కారియర్ నిండా పెట్టి పంపుతుంది. చాదస్తంగా!" అన్నాడు. అరగంట గడిచింది. చల్లగా వెరెండ్ మీద పడుకున్నాడు.

తలనొప్పా! మెత్తని చేతులు కణతలు రుద్దుతున్నాయి. "పింకీ అని తెలుసును." అతనికి—అయినా

"సీతా! నువ్వేనా!" అన్నాడు.

"ఛ ఛ!" అంది గిరిజ.

"నువ్వా." అంటూ లేచికూర్చున్నాడు. మౌనంగా కూర్చుంది.

"ఇదిగో పాయసం!" అంది గిరిజ.

"హేపీ బర్త్‌డే టూ యూ!" అంటూ గిన్నెడు పాయసం స్పూన్‌తో తినేసాడు. "చాలా బాగుంది." అంటూ మెచ్చుకుని "అనిత భోజనానికి రాలేదా!" అన్నాడు.

"వాళ్ళని పిలువలేదు మేము."

"మరి మమ్మల్నెందుకు పిలిచారు." గిరిజ మాట్లాడలేదు.

"నీకు ప్రజంటు తెచ్చాను".

"నాకొద్దు." అంది గిరిజ కోపంగా.

"బర్త్‌డే స్వీటు తిన్నాగా! ప్రజంట్ పుచ్చుకోవాలి! తప్పదు".

అనిత బర్త్‌డే స్వీట్ కూడా తిన్నావు తనకి ఇచ్చెయ్యి! ఆ ప్రజంట్" అంది కోపంగా. ఆ కోపం ఎందుకో ఆ పిల్లకే తెలియదు.

ఎవరిది వాళ్లకే ఇయ్యాలి! "అది నాకు నచ్చిన పద్ధతి!" అన్నాడు.

పింకీ మాట్లాడలేదు.

"జేబులోనే పెట్టుకున్నాను. నీకివ్వాల్సి ప్రజెంట్ తెలుసా"

"కాని మా ఇంటికి భోజనానికి రాలేదేం?

పాయసం తెప్పించుకున్నానుగా. తల నొప్పిగా వుంది పింకీ . అన్నం తిన బుద్ధి కావటం లేదు."

"నిజమే, తలంతా వేడిగా వుంది నాకు"

"అమృతాంజనం ఇదుగో." దిండు క్రింది నించి సీసా తీసి ఇచ్చాడు. కణతలకి మూపుడు వ్రేలితో తీసి రుద్దుతూంది.

"చలిగా లేదూ? ఆరుబయట కూర్చున్నావు" అంది.

"అంత చలి అన్పించటం లేదు పింకీ, నేనొక మాట అడుగుతాను. నిజం చెబుతావా?"

"అడుగు"

"మాధవ్. అదే, మీ బావ......"

"మా బావ?"

"మంచివాడేనా? నీకంతే ఇష్టమేనా?"

"ఏమో? నేనెప్పుడూ అతనితో మాట్లాడలేదు.

"ఎప్పుడూ మాటాడవా? మీ ఇంటికి వస్తూ వుంటాడు కదా?"

"వస్తే? రామూ కాఫీ ఇస్తాడు. అమ్మతో నాన్నతో కాస్సేపు మాటాడి వెళ్ళిపోతాడు."

"నిన్ను పలకరించడా"

నేనూ మాట్లాడను. మాట్లాడుకుందుకు ఏం వుంటాయి. విషయాలు! అతనికేమో కామర్స్ సబ్జక్ట్ నేనేమో ఆర్ట్సు స్టూడెంటు"

"మరి నాతో మాట్లాడుతావేం?"

"మొదటి నుంచీ మనం స్నేహితులం కదా కిట్టూ"

"అంతేనంటావా"

"అవు!"

"సరేలే,నేనిచ్చే ప్రజెంట్ వద్దంటవేం?"

"అనితకు కూడా ఇస్తావుగా"

"తనకి ఇవ్వాలనుకో అప్పుడు ఏమను కుంటావా?"

"ఇంక నేనిలా నీ దగ్గరనుంచి ప్రజెంటులు పుచ్చుకోకూడదట.

"ఎవరన్నారు?"

"అనిత అంది." అంది పింకీ.

"తనకెలా తెలుసు? నేను నీకు ప్రజెంట్ తెస్తాను అని?"

"నేను నీ దగ్గర్నుంచి చిన్నప్పట్నించి తీసుకున్న వస్తువులన్ని జాగ్రత్తగా దాచుకున్నాను. అవి అన్నీ చూపెట్టాను. అప్పుడు ఇంక నువ్వు అతన్ని ఏమి అడగకూడదు. నువ్వు పెద్దదానివయిపోతున్నావు అంది. అస్తమానూ మీ ఇంటికి వెళ్ళకూడదుట కూడా"

"గాడిద అలా అందా"

"అవును నువ్వు వూళ్ళో లేనప్పుడు అస్సలు వెళ్ళకూడదు. అంది."

కుళ్ళుకోమను. అస్సలు ఈ వకి నేను జన్మలో ఎప్పుడూ ప్రజెంట్సు ఇయ్యను. వెధవ రవ్వలడ్లు నేరకపోయి తిన్నాను. నీకు బుద్ధి లేదా ఎందుకు ఇచ్చావు లడ్లు? ఆ రోజు"

"అమ్మ ఇమ్మంటె.... కిట్టూ అనిత నిజంగా గాడిదేనా" అంది అనుమానంగా.

"నిజంగా సెంట్‌పర్సెంట్ గాడిద పుట్టి గాడిద కాదు. అడ్డగాడిద. ప్రజంట్ ఇచ్చేదా మరి?"

"వూఁ" జేబులోంచి చిన్న రవ్వ పొదిగిన బంగారు వుంగరం తీసి ఉంగరమికకు సున్నితంగా తొడిగాడు. మెత్తగా బుగ్గల మీద ముద్దు పెట్టుకుని,

"మీ రాలు తీసేసాను కదా, మండటం లేదు కదా?" అన్నాడు.

గిరిజ ఉంగరం వున్న వ్రేలి వంక చూసుకుంటూ వుండిపోయింది.

"పాయసం ఇచ్చి రమ్మంటే ఇక్కడే వుండిపోయారేమి?" అంటూ లీలా, గాయిత్రి పైకి వచ్చారు.

"అత్త మిఠీరా" అంది గాయిత్రి

"తల నొప్పి.. "

"పుట్టినరోజు పూటా దాని చేత తల పట్టించుకుంటావా? అదింకా భోజనం చేయలేదు పాపం." అంది గాయిత్రి.

"అమ్మ కిట్టూ గిఫ్ట్ ఇదిగో." అంటూ ఎడమ చేయికి వుంగరం చూపెట్టింది,

"నిజమేనా కిట్టూ దానికంత అదృష్టం..."

"అంతంత పెద్ద మాటలు వద్దు, అంటీ మీకిష్టమయితేనే మరి..."

గాయిత్రి 'చిన్నపిల్ల అని అడగలేము లేకపోతే ఎన్నాళ్ళ మేమే ముందు అడిగేద్దుము" అంటూ "ఏమండోయ్," అని క్రిందికి భర్తని పిలుస్తూ పరుగెట్టింది. వెనకాలే లీల కూడా మేడ దిగేసింది.

క్రింద గోస్వామి, రామయ్యలు అయ్యప్ప గారితో మాట్లాడుతున్నారు.

"ఇదిగో రేపే మంచి రోజులు. తాంబూలాలు ఇచ్చేసుకుందాము అంటున్నారు అయ్యప్ప" అన్నాడు. గోస్వామి గాయత్రిని చూసి అని నవ్వేస్తూ-దివూరికేనే! "అల్లాగే ..." అనేసింది గాయిత్రి. లీల గాభరాగా గాయిత్రి వేపు చూసింది. అయ్యప్పగారు అందరివద్ద శలవు తీసుకుని "శుభం' అంటూ వెళ్లారు.

"అబ్బాయిని అడగక్కర్లేదా! వాడు తన ఇష్టం చెప్పొద్దా!" అన్నారు గోస్వామి.

"ఇప్పుడే చెప్పాడు. అయితే తాంబూలాలు రేపే ఇచ్చేసుకుందాము. అయ్యప్ప గారి బదులు రామయ్య గారితో."

"నిజమా!" అన్నాడు రామయ్య ఆశ్చర్యంగా.

గోస్వామి ఆనందంగా అన్నాడు. "చివరికి వాడికే ఇష్టమయిపోయిందా కళ్ళ ముందు ఆడి పాడే పిల్ల. ఎలా పెళ్ళి చేసుకోను? అంటాడని ఊరుకున్నాను. నాకీ వూహ ఎప్పట్నించో వుంది." అంటుండేనే ఆయన కళ్ళు చెమర్చాయి.

"కిట్టూ, నువ్వు నాకిచ్చిన ఫోటో ఆల్బం అనిత తీసేసుకుంధి." అంది పింకీ గిరిజ.

"ఇంకెప్పుడూ ఎవ్వరికీ నేనిచ్చిన ప్రజంటులు చూపించకూడదు. ఇచ్చెయ్యకూడదు తెలుసా! మరి?" అన్నాడు

"తెలుసు నువ్వా ఇంకెవ్వరికీ నాకిచ్చిలాంటి ప్రజంటులు ఇచ్చెయ్యకేం? నాకేడుపు వచ్చేస్తుంది మరి?"

"పిచ్చి! ఎందుకిచ్చేస్తాను!" అన్నాడు.

గిరిజ పింకీ అమ్మాయి మృదువుగా కిట్టూ నుదుటిమీద శేగులాబీ రంగు పెదాలు అద్దింది.

"తలనెప్పి మటుమాయం" అంటూ నవ్వాడు క్రిష్ణకాంత్, యం.బి.ఎ.

India Block Makers
3-5-43/2, Ramkote, Hyderabad-500 001. Tel: 50207